# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** 2019 - 20 ఆర్థిక సంవత్సరం మొదటి నెల ఏప్రిల్‌లో ఎంత మొత్తంలో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) వసూలైందని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది? (2017 జులైన 1న జీఎస్‌టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇది ఆల్‌టైమ్ రికార్డు స్థాయి వసూలు.)

1) రూ. 1,10,865 కోట్లు 2) రూ. 1,13,865 కోట్లు
3) రూ. 1,16,865 కోట్లు 4) రూ. 1,19,865 కోట్లు

**2.** 2021లో జరగనున్న దేశ జనాభా లెక్కల సేకరణ ఆ సంవత్సరంలో ఎప్పటి నుంచి ప్రారంభమవుతుందని కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది? (జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచు కురిసే ప్రాంతాల్లో 2020 అక్టోబరు 1 నుంచే జనగణన మొదలవుతుంది.)

1) జనవరి 1 2) ఫిబ్రవరి 1 3) మార్చి 1 4) ఏప్రిల్ 1

**3.** తమ పేటెంట్ హక్కులను ఉల్లంఘించారంటూ ఏ రాష్ట్ర ఆలూ రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకుంటామని పెప్సికో సంస్థ ప్రకటించింది? ('లేస్' చిప్స్ కోసం తాము ప్రత్యేకంగా పేటెంటు పొందిన ఎఫ్‌సి - 5 అనే రకం బంగాళాదుంపలను ఈ రాష్ట్ర రైతులు పండిస్తున్నారని వారిపై పెప్సికో 2019 ఏప్రిల్‌లో కేసులు పెట్టింది.)

1) గుజరాత్ 2) ఉత్తర్ ప్రదేశ్ 3) మహారాష్ట్ర 4) అన్నీ

**4.** ఏ రాష్ట్రంలోని ముస్లిం ఎడ్యుకేషనల్ సొసైటీ (ఎంఈఎస్) తమ విద్యాసంస్థల పరిధిలో ముస్లిం విద్యార్థినుల బురఖా వాడకంపై నిషేధం విధించింది?

1) కర్ణాటక 2) మహారాష్ట్ర 3) గుజరాత్ 4) కేరళ

**5.** ఒడిశాను అతలాకుతలం చేసిన 'ఫొని' తుపానుకు ఆ పేరును ఏ దేశం సూచించింది? (ఫొని అంటే పాముపడగ అని అర్థం).

1) శ్రీలంక 2) పాకిస్థాన్ 3) బంగ్లాదేశ్ 4) నేపాల్

**6.** ఔసాఫ్ సయీద్ ఏ దేశంలో భారత రాయబారిగా నియమితులయ్యారు?

1) పాకిస్థాన్ 2) సౌదీ అరేబియా 3) ఇండోనేషియా 4) మయన్మార్

**సమాధానాలు:** 1-2; 2-3; 3-1; 4-4; 5-3; 6-2.

## అంతర్జాతీయం

**1.** బహిష్కరణకు గురైనవారిని స్వదేశానికి తీసుకెళ్లేందుకు, వీసా గడువు ముగిశాక తిష్ఠ వేసిన పౌరుల విషయం పట్టించుకునేందుకు నిరాకరించడంతో ఏ దేశంపై అమెరికా ఆంక్షలు విధించింది? (ఈ పరిణామంతో అమెరికా ఆంక్షల భారం పడిన 10 దేశాల జాబితాలో ఈ దేశం కూడా చేరినట్లయింది. ఇదే అంశంపై గయానా (2001), గాంబియా (2016); కంబోడియా, ఎరిత్రియా, గినియా, సియెర్రా - లియోన్ (2017), మయన్మార్, లావోస్ (2018), ఘనా (2019) దేశాలపై అమెరికా ఆంక్షలు అమలు చేస్తోంది).

1) పాకిస్థాన్ 2) ఇరాన్ 3) ఉత్తర కొరియా 4) పాలస్తీనా

**2.** మెక్సికోలో వలసదారుల కోసం పోప్ ఫ్రాన్సిస్ ఎంత మొత్తం విరాళం అందజేశారు?

1) 5 లక్షల డాలర్లు 2) 10 లక్షల డాలర్లు
3) 15 లక్షల డాలర్లు 4) 20 లక్షల డాలర్లు

**3.** ఆందోళనకర స్థితిలోకి వెళ్తున్న భూతాపం, వాతావరణ మార్పులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఏ దేశ పార్లమెంటు వాతావరణ ఎమర్జెన్సీని ప్రకటించింది? (ప్రపంచంలో ఇలాంటి ఎమర్జెన్సీ ప్రకటించిన తొలి పార్లమెంటు ఇదే.)

1) అమెరికా 2) బ్రిటన్ 3) ఫ్రాన్స్ 4) జర్మనీ



www.eenadupratibha.net

**4.** 2019 మే 5న ఏ దేశం రాకెట్ లాంచర్లు, వ్యూహాత్మక ఆయుధాలను పరీక్షించింది?

1) దక్షిణ కొరియా 2) ఇరాన్ 3) ఉత్తర కొరియా 4) ఇరాక్

**5.** ప్రపంచంలోనే అతి పెద్ద బుద్ధ విగ్రహాన్ని మరమ్మతుల అనంతరం ఇటీవల ఏ దేశం సందర్శన కోసం తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చింది? (ఈ దేశంలోని సిచువాన్ ప్రాంతంలో లేషన్ కొండల మధ్యలో ఉన్న ఈ భారీ బుద్ధ విగ్రహం ఎత్తు 71 మీటర్లు. 713 సంవత్సరంలో టాంగ్ రాజ వంశస్థులు ఈ విగ్రహాన్ని చెక్కించారు.)

1) చైనా 2) జపాన్ 3) కంబోడియా 4) థాయ్‌లాండ్

**సమాధానాలు:** 1-1; 2-1; 3-2; 4-3; 5-1.

## రాష్ట్రీయం

**1.** జంతువుల మూల కణాల నుంచి మాంసాన్ని తయారుచేసే ప్రాజెక్టును ఇటీవల ఏ నగరంలో ప్రారంభించారు? (సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ - సీసీఎంబీ, నేషనల్ రిసెర్చ్ సెంటర్ ఆన్ మీట్ - ఎన్ఆర్‌సీఎం సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. దీనికోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ రూ.4.5 కోట్లు కేటాయించింది. 'అహింసా మీట్' పేరుతో పిలిచే ఈ మాంసం జంతువుల మాంసంలానే రంగు, రుచి, వాసన ఉంటుందని సీసీఎంబీ శాస్త్రవేత్తలు వెల్లడించారు.)

1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) బెంగళూరు 4) ముంబయి

**2.** 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ.52,258 కోట్లుగా ఉన్న తెలంగాణ ఐటీ ఎగుమతుల విలువ 2018-19 నాటికి ఎంత మొత్తానికి చేరింది? (2013-14లో 3,23,396గా ఉన్న ఐటీ ఉద్యోగుల సంఖ్య 2018-19 నాటికి 5,43,033కు చేరింది.)

1) రూ. 1,03,219 కోట్లు 2) రూ. 1,05,219 కోట్లు

3) రూ. 1,07,219 కోట్లు 4) రూ. 1,09,219 కోట్లు

**3.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) సాహిత్యంలో ప్రతిభను ప్రోత్సహించి, సృజనను గౌరవించే ఉద్దేశంతో 2019 నుంచి తెలంగాణ సాహిత్య అకాడమీ పురస్కారాలను ప్రారంభించారు. పురస్కారం విలువ రూ. 1,00,116.

బి) కవిత్వ విభాగంలో నల్గొండ జిల్లా చిన్నరావులపల్లెకు చెందిన సిద్ధార్థ రచించిన 'బొమ్మల బాయి', వచన రచనల విభాగంలో దేవర యాంజాల్‌కు చెందిన ఉప్పల నరసింహం కథల సంపుటి 'మట్టి మనిషి' ఈ తొలి పురస్కారాలకు ఎంపికయ్యాయి.

సి) తెలంగాణ సాహిత్య అకాడమీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మే 2న ఈ పురస్కారాలను హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రదానం చేశారు.

డి) తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి.

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) ఎ, బి, డి 4) అన్నీ

**4.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) భారతదేశ తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్‌ను వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దాలని భారత వాయుసేన నిర్ణయించింది.

బి) విపత్తు నిర్వహణ, నిఘా, రక్షణ అవసరాల కోసం ఏపీలోని విజయవాడ, రాజమండ్రి విమానాశ్రయాల్లో యుద్ధ విమానాల బేస్ క్యాంపులు ఏర్పాటు చేయాలని భారత వాయుసేన నిర్ణయించింది.

1) ఎ సరైంది 2) బి సరైంది 3) ఎ, బి సరైనవి 4) ఏదీకాదు

**5.** ఏప్రిల్ 29న అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏ రాష్ట్ర తపాలా సర్కిల్ 8 భారతీయ నృత్య రీతుల నేపథ్యంతో తయారుచేసిన తపాలా కవర్లను విడుదల చేసింది?

1) ఆంధ్రప్రదేశ్ 2) గుజరాత్ 3) కేరళ 4) ఒడిశా

**సమాధానాలు:** 1-1; 2-4; 3-4; 4-3; 5-1.

**ఇతరాలు**

**1.** ఐసీసీ ప్రపంచ కప్ - 2019లో పాల్గొనే 22 మంది అంపైర్లు, రిఫరీల జాబితాను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఇటీవల ప్రకటించింది. ఈ జాబితాలో చోటు పొందిన ఏకైక భారతీయ అంపైర్?

1) చెట్టితోడి షంషుద్దీన్ 2) వినీత్ కులకర్ణి 3) షావిర్ తారాపూర్ 4) సుందరం రవి

**2.** పంజాబ్ విశ్వవిద్యాలయం 68వ స్నాతకోత్సవం సందర్భంగా 'విజ్ఞాన రత్న' పురస్కారాన్ని ఎవరికి ప్రదానం చేశారు?

1) ఇస్రో ఛైర్మన్ డాక్టర్ కె.శివన్ 2) డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి

3) సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా 4) పై అందరికీ

**3.** 2019 ఏప్రిల్ 23 నుంచి 28 వరకు చైనాలోని గ్జియాన్‌లో జరిగిన ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ సాధించిన మొత్తం పతకాలకు సంబంధించి సరైంది?

1) 14 (1 + 4 + 9) 2) 16 (1 + 6 + 9)

3) 18 (2 + 7 + 9) 4) 20 (3 + 7 + 10)

**4.** మూలికా మందుల వర్గీకరణ - ఔషధాల ప్రామాణీకరణతో సంప్రదాయ వైద్యంపై విశ్వసనీయత పెంచేందుకు హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ (సీసీఎంబీ) ఏ నగరంలోని ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్ (ఐపీసీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?

1) వారణాసి 2) అహ్మదాబాద్ 3) ఘాజియాబాద్ 4) తిరువనంతపురం

**5.** మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు? (క్రికెట్ నిబంధనల రూపకల్పనలో కీలకపాత్ర పోషించే ఎంసీసీకి అధ్యక్షుడిగా పనిచేయబోతున్న తొలి బ్రిటీషేతరుడు ఈయనే. 2019 అక్టోబరు 1న ఈ బాధ్యతలు చేపట్టనున్నారు.)

1) కుమార సంగక్కర, శ్రీలంక 2) రాహుల్ ద్రవిడ్, ఇండియా

3) స్టీవ్‌వా, ఆస్ట్రేలియా 4) జాక్వస్ కలిస్, దక్షిణాఫ్రికా

**6.** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో తొలిసారిగా ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకును అందుకున్న భారత క్రీడాకారిణి?

1) అంజుమ్ మౌద్గిల్ 2) అపూర్వీ చండేలా 3) మను బాకర్ 4) షగున్ చౌదరి

**సమాధానాలు:** 1-4; 2-1; 3-2; 4-3; 5-1; 6-2.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net